ప్రజాశక్తి
శుక్రవారం 1 మార్చి 2024 5
శ్రీ సత్యసాయి



నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

ప్రజాశక్తి-హిందూపురం

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని 113 జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 22,514 మంది ఉన్నారు. వీరిలో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 11,528 మంది ఉండగా ఇందులో బాలురు 5242, బాలికలు 6286 మంది ఉన్నారు. ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 10,986 మంది ఉండగా వీరిలో బాలురు 4874, బాలికలు 6034 మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా వీరిందరికి 41 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం 9గం॥ నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారి, జిల్లా వ్యాప్తంగా తనిఖీలకు ఐదు ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. ప్రశ్నపత్రాల నిల్వకు 21 పాయింట్లు ఏర్పాటు చేశారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నేటి నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి సురేష్‌బాబు తెలిపారు.

తేలని ఎంపీ అభ్యర్థి

- టిడిపిలో కొనసాగుతున్న ఉత్కంఠ
- బికె.పార్థసారధి స్థానం ఎటు..
- జెసి.పవన్‌కు మళ్లీ అకాశం దక్కేనా.!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. అభ్యర్థులను ప్రధాన పార్టీలన్నీ ప్రకటిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇప్పటికే సగానికిపైగా స్థానాలపై స్పష్టతవచ్చింది. అధికార వైసిపి ఏడు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇక టిడిపి తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. ఇంకా పార్లమెంట్ స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన జరగలేదు. అనంతపురం, హిందూపురం పార్లమెంట్ స్థానాల్లో ఎవరిని బరిలో దింపనుందన్నది చర్చనీయాంశంగా మారింది. పొత్తుల్లో భాగంగా హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి ఇచ్చే అవకాశాలున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఈ మేరకు బిజెపి నేతలు కూడా తామంటే తాము పోటీలో ఉంటామని ప్రకటనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులుగానున్న బికె.పార్థసారధికి పెనుకొండ అసెంబ్లీ టిక్కెట్టును ఈ సారి ఇవ్వలేదు. ఆయన్ను హిందూపురం ఎంపీగా నియమిస్తారన్న ప్రచారమూ ఉంది. అయితే ఆయన అసెంబ్లీ వైపే మొగ్గు చూపుతున్నారు. పొత్తులో హిందూపురం పార్లమెంట్ బిజెపికి ఇస్తే ఆయన్ను ఎక్కడి నుంచి బరిలో దింపుతారన్నది ఆసక్తికరంగా మారింది. ఒకవైపు ఆన్‌లైన్ సర్వేలో అనంతపురం అర్బన్ బికె.పార్థసారధి అయితే ఎలాగుంటుందని సర్వే నిర్వహించడం మరో ఆసక్తికరమైన అంశంగా మారింది. ఈ సర్వే అనంతపురం అర్బన్ పార్టీ ఇస్తోందా లేక సాధారణమైన సర్వేనేనా అన్నది తెలియాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో అనంతపురం పార్లమెంట్‌కు ఎవరు టిడిపి అభ్యర్థి అన్నది ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. 2019 ఎన్నికల్లో జెసి.పవన్‌కుమార్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. తొలిసారిగా రాజకీయ అరంగేట్రం చేసిన పవన్‌కుమార్‌రెడ్డి ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. ఈ ఎన్నికల్లో తిరిగి ఆయనకే ఇస్తారా.. లేక కొత్త వారి వైపు చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. వైసిపి మాత్రం అనంతపురం అభ్యర్థిగా మాజీ మంత్రి శంకర నారాయణ పేరును ప్రకటించింది. ఆయనే అభ్యర్థి అయ్యే అవకాశముంది. సాధారణంగా అనంతపురం పార్లమెంటుకు ఎప్పుడూ బీసీలు అయితే బోయ సామాజిక తరగతికి చెందిన వారినే నియమిస్తారు. 2019లో ఆ రకంగా తలారి రంగయ్యను అభ్యర్థిగా నిలిపి జెసి.పవన్‌కుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. ఇప్పుడు టిడిపి కూడా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు బరిలో దింపే ఆలోచన చేస్తోందని ప్రచారం నడిచింది. అయితే రాయదుర్గం అసెంబ్లీకే తిరిగి ఆయన్ను బరిలో నిలిపింది. ఈ మేరకు ఆయన పేరును టిడిపి అధిష్టానం ప్రకటించింది. కాలవ రాయదుర్గంకు వెళ్లడంతో అనంతపురం పార్లమెంటుకు జెసి.పవన్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిగా ఉంటారన్న చర్చ నడుస్తోంది. జెసి.పవన్ కుమార్‌రెడ్డి ఇప్పటి వరకు జిల్లాలో తానే అభ్యర్థినని చెప్పిన దాఖలాల్లేవు. గతకొంతకాలంగా ఆయన జిల్లాకు దూరంగానే ఉంటూ వస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదు. అభ్యర్థిగా ప్రకటన వెలువడిన తరువాతనే వస్తారా లేక కొత్త అభ్యర్థి అయితే ఎవరన్నది టిడిపిలో చర్చ నడుస్తోంది. హిందూపురం పొత్తుల్లో బిజెపికిపోతే అనంతపురం అభ్యర్థి బరిలో బీసీ ఉంటారా లేక ఓసీ ఉంటారా .? అన్నది తేలాల్సి ఉంది.



జెసి.పవన్‌కుమార్ రెడ్డి



బికె.పార్థసారధి



పోలీసు స్టేషన్ వద్ద గీతకార్మికులకు మద్దతుగా పోలీసులను ప్రశ్నిస్తున్న సిపిఎం నాయకులు

గీతకార్మికుల బైండోవర్

- పోలీసుల తీరుపై సిపిఎం ఆగ్రహం
- తక్షణం బైండోవర్ ఎత్తేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్



విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి-రొద్దం

ఈతవనంలో చెట్ల తొలగింపు విషయంలో న్యాయం చేయాలని కోరిన గీతకార్మికులను పోలీసులు బైండోవర్ చేశారు. న్యాయం చేయమని కోరిన వారిపేనే ఇలా బైండోవర్ చేసి బెదిరించడంపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అవుతోంది. గీత కార్మికులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై సిపిఎం నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి రొద్దం పోలీసు స్టేషన్ వద్ద గీత కార్మికులకు మద్దతుగా సిపిఎం నాయకులు నిలిచారు. మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామానికి చెందిన గీత కార్మికులపై బైండోవర్ కేసు నమోదు అయ్యిందని పోలీసు స్టేషన్‌కు రావాలంటూ రొద్దం పోలీసులు గురువారం సాయంత్రం సమాచారం ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన గీత కార్మికులు తాము ఏ తప్పు చేశామని, ఎందుకు బైండోవర్ కేసు నమోదు చేశారని పోలీసులను అడిగారు. తమకు అన్యాయం జరిగిందని చెబితే తమనే ఇలా బెదిరింపులకు గురి చేయడం ఏమిటంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల తీరుపై సిపిఎం ఆగ్రహం

గీత కార్మికులను బైండోవర్ చేస్తున్నారన్న విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు గురువారం రాత్రి రొద్దం పోలీసు స్టేషన్ వద్దకెళ్లారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, సిఐటియు నాయకులు రమేష్‌లు స్టేషన్ వద్దకెళ్లి గీత కార్మికులతో మాట్లాడారు. గీత కార్మికులను ఎందుకు బైండోవర్ చేస్తున్నారంటూ ఎస్ఐ వలీబాషాను సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ ప్రశ్నించారు. గొడవే జరగనప్పుడు బైండోవర్ ఎందుకు చేస్తున్నారని నిలదీశారు. ఈతవనాన్ని తొలగించి సమస్యకు కారణం అయిన వారిపై చర్యలు తీసుకోకుండా గీత కార్మికులను బెదిరించేలా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. దీనిపై ఎస్ఐ స్పందిస్తూ ఈతవనం తొలగింపు విషయంలో రెండు వర్గాల వారినీ బైండోవర్ చేస్తున్నామని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే ఉన్నతాధికారుల వద్దకెళ్లాలని సమాధానం ఇచ్చారు.

బైండోవర్ దుర్మార్గం
సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

అకారణంగా గీత కార్మికులను పోలీసులు బైండోవర్ చేసి బెదిరింపులకు గురి చేయడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. రొద్దం పోలీసు స్టేషన్ వద్ద గీత కార్మికులతో మాట్లాడిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రొద్దం పోలీసులు అకారణంగా గీత కార్మికులను బైండోవర్ చేశారన్నారు. దీనిపై తాము ఎస్ఐను ప్రశ్నిస్తే పొంతలేని సమాధానం ఇస్తున్నారన్నారు. గీత కార్మికుల బైండోవర్‌ను తక్షణం ఎత్తేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం వారి పక్షాన పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ విషయంపై కరపత్రాలను విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నారాయణ, సిఐటియు రమేష్ గీత కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై ఎపిటిఎఫ్ ధర్నా



మడకశిరలో డిప్యూటీ తహశీల్దార్ బాలాంజనేయులుకి వినతి పత్రం అందజేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-పెనుకొండ

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపిటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎపిటిఎఫ్ మండల అధ్యక్షులు జి.గోపాల్ అధ్యక్షతన ధర్నా చేపట్టారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు మాట్లాడుతూ 11వ పిఆర్‌సి బకాయిలు, పెండింగ్ డిఎలు, 30 శాతం మధ్యంతర భృతి, ఒపిఎస్ పునరుద్ధరణ, అప్రెంటిస్ విధానం రద్దు, తదితర సమస్యలు పరిష్కరించాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిప్యూటీ తహశీల్దార్ ప్రభావతికి వినతి పత్రం అందజే శారు. ధర్నాలో ఎపిటిఎఫ్ నాయకులు కరణం రఘునాథరావు, జవ్వాజి నాగరాజు, చంద్రశేఖర్‌గౌడ్, వెంకటరమణ నాయక్, ఆంజనేయులు, చంద్రశేఖర్, రంగేష్‌కుమార్, రుద్రేశ్, శ్రీనివాసు లు, రామాంజనేయులు, వలివుల్లా, శివన్న, నాగరాజు, చంద్రశేఖర్, నారపరెడ్డి, ఇర్ఫాన్, హరికిరణ్, పెన్షనర్ల సంఘం నాయకులు ప్రభంజన్, శివయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

మడకశిర : ఉపాధ్యాయుల సమస్యలపై పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ తాలూకా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు. డిప్యూటీ తహశీల్దార్ బాలాంజనేయులుకి వినతి పత్రం ఇచ్చారు. ధర్నాలో జిల్లా కార్యదర్శి లతారామకృష్ణ, ఎంజారప్ప, నాగరాజు, జయరామరెడ్డి, ప్రశాంత్, సత్యనారాయణ, సుధాకర్, శ్రీనివాసరెడ్డి, రాఘవేంద్రరావు, ముద్దు నాగప్ప, రమేష్‌బాబు, రవి, సోమశేఖర్, కిషోర్, బాలరాజు, సిద్దార్థ, మరళీధర్, సత్యనారాయణ పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

తండాల్లో వసతులు కల్పించాలి :కలెక్టర్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలోని వివిధ గిరిజన తండాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా, వారి సామాజిక ఆర్థిక అభివద్ధి సంక్షేమం పరిరక్షణకు సంబంధిత అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజారా సేవా సంఘం ప్రతినిధులు ఇచ్చిన వినతులపై గురువారం స్థానిక కలెక్టరేట్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహనరావు, బంజారా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన తండాల ప్రజలు ఎక్కువగా ఉన్నారని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు వివిధ మండలాలలో తిరిగి వారికి అవసరం ఉన్న మౌలిక వసతులను గుర్తించి వారి సంక్షేమ అభివద్ధికి తగిన ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. సురక్షితమైన తాగునీరు అందించేలా ప్రతి ఇంటికీ కుళాయి కలెక్షన్లు ఇచ్చే ఏర్పాటు చేయాలన్నారు. తండాల అభివృద్ధి ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో సిసి రోడ్లుతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. కదిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన జీవో ప్రకారం బంజారా భవన్, లేక గిరిజన భవన నిర్మాణాలకు స్థల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అఖిలభారత బంజారా సంఘం ప్రధాన కార్యదర్శి చక్రే నాయక్, జిల్లా కార్యదర్శి కాలే నాయక్, అదనపు కార్యదర్శి రంగనాథ నాయక్, ధర్మవరం ఆర్డీవో వెంకట శివసాయి రెడ్డి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గంజాయి సాగుదారు అరెస్ట్

ప్రజాశక్తి-గుడిబండ

గంజాయి సాగు చేస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి 13 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు మడకశిర సిఐ రాజకుమార్ తెలిపారు. వివరాలు.. మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన ఈడిగ హనుమంతరాయప్ప తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో సిఐతో పాటు మడకశిర, గుడిబండ ఎస్ఐలు ధీరత్‌రెడ్డి, మునిప్రతాప్, పోలీసు సిబ్బంది పొలానికి పరిశీలించారు. హనుమంతరాయప్ప తన పొలంలో వక్క, మిరప చెట్ల మధ్యలో సాగు చేసిన 13 గంజాయి మొక్కలను గుర్తించారు. ఈడిగ హనుమంతరాయప్పను అదుపులోకి తీసుకొని అతడిపై గంజాయి కేసు నమోదు చేశారు. గంజాయి మొక్కలను తొలగించి ఆకులు, కాండంతో సహా తూకం వేయగా 1.65 కిలోలుగా తేలింది. గంజాయి మొక్కలను గుర్తించిన వారిలో సిఐ రాజకుమార్, ఎస్ఐలు ధీరత్‌రెడ్డి, మునిప్రతాప్, మందలపల్లి విఆర్ఒ తిప్పేస్వామి, విఆర్ఎ, పోలీస్‌లు ఉన్నారు.



గంజాయి సాగు చేసిన హనుమంతరాయప్ప పొలంలో సోదాలు చేస్తున్న పోలీసులు

రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి-జనసేన పొత్తు

ప్రజాశక్తి -పెనుకొండ

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టిడిపి, జనసేన చేతులు కలిపాయని పెనుకొండ టిడిపి, జన సేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజలు చేతులు కలపాలని కోరారు. తాడేపల్లి గూడెంలో జరిగిన టిడిపి, జనసేన సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని విధ్వంసంలోకి తీసుకెళ్లారన్నారు. వైసిపి ఎమ్మెల్సీ అనంత్‌బాబు డ్రైవర్‌ను హత్య చేసి వారి ఇంటికి డోర్ డెలివరీ చేశారని గుర్తు చేశారు. టిడిపి అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ. 5కే భోజనం పెడితే జగన్ వాటిని మూయించారన్నారు. కరోనా సమయంలో ఫేస్ మాస్క్ అడిగిన దళిత వైద్యుడు సుధాకర్‌ను మానసిక వికలాంగుడిగా ముద్రవేసి చంపారన్నారు. వైసిపి వేధింపులు భరించలేక అంతర్జాతీయ క్రికెట్ ప్లేయర్ హనుమ విహారి పారిపోయాడన్నారు. ఇవన్నీ జగన్ పెత్తందారు పోకడలకు నిదర్శనం అన్నారు. జాబ్ క్యాలెండర్, డీఎస్సీ, ఉచిత ఇసుక ఎక్కడని ప్రశ్నించారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

రొద్దం : మండలంలోని చెరుకూరు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త గంగాధర్ కుమారుడు దేవరాజు గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ వారి ఇంటికెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఆమె వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణ సమస్యలపై కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి

ప్రజాశక్తి-మడకశిర


పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప మున్సిపల్ కమిషనర్ రంగస్వామికి వినతి పత్రం సమర్పించారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో దీర్ఘకాలంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రధానంగా పట్టణంలోని 20 వార్డుల్లో తాగునీటి సరఫరా, డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మధుగిరి సర్కిల్‌లో రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటికి మార్చాలన్నారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. స్పందించిన కమిషనర్ ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



మున్సిపల్ కమిషనర్ రంగస్వామికు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థికి గజమాలతో సన్మానం

మడకశిర : మడకశిర టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో హిందూపురం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు, అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, యువకుడైన సునీల్‌కుమార్‌కు టిడిపి ఎమ్మెల్యే టికెట్ దక్కడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కన్వీనర్ విఎం.పాండురంగప్ప, అశ్వత్థామప్ప, ఆదినారాయణ, ఉగ్ర నరసింహప్ప, రామాంజనేయులు, పత్తికుంట జయసింహ, మంజునాథ్, రమేష్, నరేష్, సన్న మారే గౌడ్, ప్రకాష్, రామన్న, మంజునాథ్, రవికుమార్ పాల్గొన్నారు.



సునీల్‌కుమార్‌ను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

దాతల సహకారంతో ఉచిత అంబులెన్స్‌లు

మడకశిర : నియోజకవర్గ ప్రజలకు అత్యవసర సేవల కోసం దాతల సహకారంతో ఉచిత అంబు లెన్సులు ఏర్పాటు చేశారు. గతంలో ఈ ప్రాంతంలో సిఐగా పని చేసిన శుభకుమార్, వారి మిత్ర బృందం కలిసి నియోజకవర్గానికి 3 అంబులెన్సులు అందుబాటులో ఉంచారు. అగళి, రొళ్ల మండలాలకు ఒకటి, అమరాపురం, గుడిబండ మండలాలకు ఒకటి, మడకశిర మండలానికి ఒకటి కేటాయిం చారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో కేవలం డీజిల్ వేయించుకుని వీటి సేవలను సద్వినియోగం చేసుకోవచ్చు.

బికె ఇంటికి నాయకుల తాకిడి

పెనుకొండ : పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి నివాసం వద్ద రోజు రోజుకీ నాయకులు, కార్యకర్తలు, తాకిడి పెరుగుతోంది. గురువారం పార్థసారధికి మద్దతుగా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు.

తెలంగాణ సిఎంను కలిసిన రఘువీరా

మడకశిర : తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని గురువారం సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎపిలో త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా రఘువీరా రేవంత్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవల అనంతపురంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి రేవంత్‌రెడ్డి అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారు.

మైదుగోళం పాఠశాలలో సైన్స్ డే

లేపాక్షి : మండలంలోని మైదుగోళం గ్రామం ప్రాథమిక పాఠశాలలో గురువారం సైన్స్ దినోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం క్షీరలింగేశ్వర, లక్ష్మీనారాయణ, రామచంద్ర, మురళి, సతీష్, సత్యవతి, సాల్మన్, స్కూల్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

గోరంట్ల రూరల్ : పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించు కోవాలని, తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని తహశీల్దార్ అక్బల్‌బాషా సూచించారు. మండలంలోని మల్లాపల్లి సచివాలయం-1 పరిధిలోని హరిజనవాడలో గురువారం సర్పంచి శివానంద అధ్యక్షతన పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎస్ఐ బాలాజీ, ఆర్ఐ సోమశేఖర్ రెడ్డి, ఎంపిటిసి మహబూబ్, విఆర్ఒ శ్రావణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సెక్టార్ నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఎంపిక

రొద్దం : పెనుకొండ ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం తురకలాపట్నం సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జయమ్మ, కార్యదర్శులు బావమ్మ హాజరయ్యారు. వీరి సమక్షంలో నూతనంగా సెక్టార్ అధ్యక్షురాలిగా పద్మ, కార్యదర్శిగా సరస్వతిని ఎన్నుకొన్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ తెలిపారు.

అవినీతి రహిత పాలనే వైసిపి అజెండా

'ఆత్మీయ పలకరింపు'లో చరణ్‌రెడ్డి

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

ప్రజలకు అవినీతి రహిత పాలన అందించడమే వైసిపి అజెండా అని, సిఎం జగన్ వాలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఆత్మీయ పలకరింపు'లో భాగంగా గురువారం ఆయన పట్టణంలోని జడ్పీ హైస్కూల్ వీధి, బ్రాహ్మణ వీధి, రెడ్డి వారి వీధి, పాత సంత మార్కెట్ వీధి, బస్టాండ్, సాధిక్ లాడ్జి వెనుక ప్రాంతా ల్లో పర్యటించారు. అంతకుముందు ఉప సర్పంచి రాజారెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి చరణ్‌రెడ్డిని గజమాలతో ఘనంగా సత్కరించారు. పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ జబ్బార్, అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వాడవాడలా మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ జగనే సిఎం కావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ కోరారు. సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచి సరోజ నాగేనాయక్, ఉప సర్పంచి రాజారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ నూర్‌మహమ్మద్, గంపల రమణారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ శంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘురాంరెడ్డి, నర్సంపల్లి హరినాథ్‌రెడ్డి, పివి శివారెడ్డి, పాటూరి లక్ష్మిరెడ్డి, కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నాగరాజు, సాయి, ఓబుళకుమార్, నాగభూషణరెడ్డి, రవీందర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న వైసిపి శ్రేణులు

అభ్యర్థిని మార్చకపోతే టిడిపి ఓటమి ఖాయం

ప్రజాశక్తి-మడకశిర

టిడిపి అధినేత చంద్రబాబు మడకశిర నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ సునీల్‌కుమార్‌ను తప్పించి వేరే వ్యక్తికి ఇవ్వాలని లేనిచో తాము పదవులు, సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామా చేస్తామని క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని బాలాజీ నగర్ పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదటి నుంచి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికే టికెట్ కేటాయించాలని కోరారు. డాక్టర్ సునీల్‌కుమార్ కాకుం డా వేరే ఎవరికి టికెట్ ఇచ్చినా టిడిపి విజయం కోసం పని చేస్తాం, లేకపోతే ఇంట్లో కూర్చుంటామని తేల్చి చెప్పారు. సమావేశంలో ఐదు మండలాల క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఆలయ అభివృద్ధికి 'పల్లె' విరాళం

కొత్తచెరువు : మండల పరిధిలోని వేములేటి పల్లి గ్రామంలో గ్రామస్తులు దాతల సలహారంతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఈ ఆలయ ప్రారంభోత్సవానికి హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె ఆలయ అభివృద్ధికి తన వంతు సాయంగ 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలికి శ్రీనివాసులు, టిడిపి నాయకులు శివ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

కొత్తచెరువు రూరల్ : మండల పరిధిలోని వేమిలేటిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన భవనాలు ప్రారంభం

గాండ్లపెంట : మండల పరిధిలోని వేపరాల సచివాలయ పరిధిలోని నిర్మించిన నూతన ప్రభుత్వ భవనాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి గురువారం ప్రారంభించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామానాయక్, పిఆర్ జెఇ రెడ్డిప్రసాద్‌తో పాటు ఎంపీపీ జగన్ మోహన్, వైసీపీ మండల కన్వీనర్ జి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ జి సోమశేఖర్ రెడ్డి, సర్పంచి రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు

రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

తలుపుల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న క్రాఫ్ట్ టీచర్ సూర్యనారాయణ గురువారం రిటైర్డ్ అయ్యారు. దీంతో ఆయనను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫలితాలు 'పది'లం చేసేలా..!

◆ టెన్త్ విద్యార్థులపై ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శ్రద్ధ ◆ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

త్వరలో జరగనున్న పదోతరగతి పరీక్షల్లో వంద ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో ముందుకెళు న్నారు. కార్పొరేట్‌కు ధీటుగా ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణతో విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. 'పది సంకల్పం' పేరుతో మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పని చేస్తున్నారు. ప్రతి పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, చదవించడం, పరీక్షలు రాయించడం కార్యక్రమాలను చేస్తున్నారు. పాఠశాల సమయంలోనే కాకుండా రాత్రిళ్లు, సెలవు రోజుల్లో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. ఈ ఏడాది పదిలో ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కదిరి పట్టణంలోని వీవర్స్ కాలనీ, మున్సిపల్ హైస్కూల్, కుటాగుళ్ల మున్సిపల్ హైస్కూల్‌లో గత రెండు నెలల నుంచి ప్రత్యేక శిక్షణ, అభ్యసనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ పాఠశాలల్లో ఉన్న 140 మంది విద్యార్థులను 20 గ్రూపులుగా విభజించారు. ప్రతి ఏడుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడుని నియమించి విద్యార్థులతో నిరంతర సాధన చేయిస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తూ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన పెంచుతున్నారు. పాఠశాలలోనే కాకుండా విద్యార్థుల ఇంటి వద్ద ఎలా ఉన్నారన్న విషయంపైనా ఉపాధ్యాయులు దృష్టి సారిస్తున్నారు. విద్యార్థి ఇంటి వద్దకెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. స్మార్ట్ ఫోన్లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రతి విద్యార్థీ రోజు వారి కార్యాచరణను దాని ద్వారా తెలియజేస్తున్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక స్టడీ అవర్స్‌ను నిర్వహిస్తున్నారు. పరీక్షలంటే భయాన్ని పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.



విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఇంటికెళ్లి పర్యవేక్షిస్తున్నాం..

ప్రభుత్వ పాఠశాలలో చదివే పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణులు అయ్యేలా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. పాఠశాలలోనే కాకుండా విద్యార్థుల ఇళ్ల వద్దకెళ్లి వారితో మాట్లాడుతున్నాం. పాఠశాలల్లో సబ్జెక్టుల వారీగా సందేహాలను నివత్తి చేస్తున్నాం. వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ముందు వెళ్తున్నాం.

హరిత సైన్స్ ఉపాధ్యాయురాలు,
మున్సిపల్ వీవర్స్ కాలనీ హైస్కూల్, కదిరి.

ఉత్తమ ఫలితాలే లక్ష్యం

ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత ఉత్తీర్ణత రావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యార్థులను గ్రూప్‌లుగా విభజించి వారికి సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలను బోధించడంతో పాటు, పరీక్షలనూ నిర్వహిస్తున్నాం. సబ్జెక్టుల వారీగా ప్రశ్నాపత్రాలు సిద్ధం చేసి, రోజువారీ మాదిరి పరీక్షలను నిర్వహిస్తున్నాం. విద్యార్థులను అన్ని విధాలా పది పరీక్షలకు సన్నద్ధం చేస్తూ వందశాతం ఫలితాలు వచ్చేలా తర్ఫీదు ఇస్తున్నాం.

నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు,
మున్సిపల్ వీవర్స్ కాలనీ హైస్కూల్, కదిరి.

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

చేనేతల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కమతంకాటమయ్య, పట్టణ అధ్యక్షులు పరిశేసుధాకర్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బీరేగోపాలక్రిష్ణ అన్నారు. గురువారం టీడీపీ పట్టణ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో 5వ వార్డులో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, శీలామూర్తి, రాళ్లపల్లిషరీఫ్, జిలకరశీన, కరెంటు ఆది, గోసలశ్రీరాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మహిళకు కరపత్రాన్ని అందజేస్తున్న పరిటాల జ్ఞాన

ముదిగుబ్బ : మండలంలోని మల్లేపల్లి, సిరిగారిపల్లి గ్రామాలలో టిడిపి నాయకులు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గారంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాల ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : మహిళాభివృద్ధే టీడీపీ ధ్యేయమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన పేర్కొన్నారు. పట్టణంలోని శివానగర్‌లో బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆమె గురువారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే లబ్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళలు ముతుకూరు బీబీ, గరువు పద్మావతి, భాను, స్వర్ణకుమారి, మున్ని, చౌడమ్మ, కత్తుల సునీత, శారద, వెంకటలక్ష్మి, ప్యారిమా తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ నంజప్ప గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈసందర్భంగా మున్సిపల్ ఉద్యోగుల జెఎసి ఆధ్వర్యంలో నంజప్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కమిషనర్ మాట్లాడుతు ఉద్యోగులకు పదవీ విరమణ అన్నది తప్పదన్నారు. అయితే విధులు నిర్వహించే సమయంలో అందరిని కలుపుకుని, వచ్చే ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తే నిజమైన సంతృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల జెఎసి నాయకులు బండి ఆనంద్ రాజు, ఎంఇ వెంకటరమణ, మనోహర్, సుధాకర్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు 'ప్రయివేటు' గ్రహణం



పొట్టిశ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

'పది'పరీక్ష కేంద్రం తరలింపుపై విమర్శలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

60 సంవత్సరాల చరిత్ర కలిగిన చిలమత్తూరు మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రయివేటు గ్రహణం పట్టుకుంది. పదోతరగతి పరీక్షకేంద్రాన్ని ఓ ప్రయివేటు పాఠశాలకు మార్చడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నాటి నుండి నేటి వరకు మండల వ్యాప్తంగా ఉన్న కోడూరు హై స్కూల్, కొడికొండ హైస్కూల్, చిలమత్తూరు హైస్కూల్, ఎంజేపీ స్కూల్ , కేజీబీవీల విద్యార్థులు పొట్టిశ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పరీక్షలు రాసేవారు. అయితే తొలిసారి ప్రయివేటు పాఠశాలకు పరీక్ష కేంద్రాన్ని తరలించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల వ్యాప్తంగా సుమారు 604 మంది విద్యార్థులు ఉన్నారు. అతిపెద్ద పాఠశాలగా ఉన్న శ్రీ పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాలలో నాడు-నేడు, ఆర్డీటీ, నాబార్డు, సెహగల్ పౌండేషన్ వారు నిర్మించిన బహుళ అంతస్తుల బిల్డింగ్‌లు ఉన్నాయి. చుట్టూ ఎత్తైన కాంపౌండ్‌తో పాటు అన్ని వసతులు ఉన్నాయి. అయితే ఈ ఏడాది ఈ పాఠశాలలో పది పరీక్ష కేంద్రం ఎత్తివేయడం పై ఇటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు, పూర్వ విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. ఇది విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శంగా అభివర్ణిస్తున్నారు. పొట్టిశ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ఆందోళనకు దిగుతామని వారు చెప్పారు.

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి



విద్యార్థులు తయారుచేసిన నమూనాలు పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌బాబు అన్నారు. పట్టణంలోని యశోద స్కూల్లో గురువారం జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను పాఠశాలలో ప్రదర్శనగా ఉంచారు. వీటిని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిప్ సురేష్‌బాబు, పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపల్ అనూప్, విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించారు. ప్రదర్శనలో ఉంచి ప్రయోగాలను పరిశీలించి ఉత్తమమైన వాటికి బహుమతులను అందజేశారు.

కొత్తచెరువు : విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి కనపరచాలని ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ రెడ్డి జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మావతి తెలిపారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన నవీన్‌కుమార్‌రెడ్డి, పద్మావతి మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన శాస్త్ర నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ హనుమంతు, ఏవో కేశవరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీ నాయకురాలు సిఐటియులో చేరిక

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ప్రాజెక్ట్ ఎఐటియుసి నాయకురాలు సునీత గురువారం సిఐటియులో చేరారు. స్థానిక సిఐటియు కార్యలయంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి, కోశాధికారి సోమందేపల్లి శ్రీదేవి, సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్, జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనువాసులు, కోశాధికారి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న సమక్షంలో సునీత సిఐటియులో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతు అంగన్వాడీ సమస్యలపై 42 రోజుల పాటు అలుపెరుగని పోరాటం చేసి, న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో కీలక పాత్రను పోషించడంతో సిఐటియులో చేరానన్నారు. రాబోవు రోజుల్లో సంఘ అభివృద్ధికి తన వంతు పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ప్రాజెక్ట్ నాయకురాలు శోభ, లావణ్య, శిరీష, శైలజ, విజయలక్ష్మీ, సిఐటియు నాయకులు రాజప్ప, రామక్రిష్ణ, బాబా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి తదితరులు పాల్గొన్నారు.



సునీతను సిఐటియులోకి ఆహ్వానిస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

ప్రజా సంక్షేమం కోరే నాయకుడిని ఎన్నుకోండి

ప్రజాశక్తి - కదిరి టౌన్

కదిరి నియోజకవర్గ ప్రజా సంక్షేమం గురించి నిరంతరం పని చేసే నాయకుడిని ఎన్నుకోవాలని కందికుంట వెంకటప్రసాద్ సతీమణి యశోదదేవి కోరారు. ఈ మేరకు ఆమె పట్టణంలోని 22వ వార్డులో ఇంటింటా ప్రచారం కొనసాగించారు. రెండు దశాబ్దాలుగా కదిరి నియోజకవర్గ ప్రజలతో మమేకమైన కందికుంట వెంకటప్రసాద్ ప్రజాసంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, సిఎం.ఇలియాజ్, కర్నల్ రిహన్, సలాం బీడీ ఇస్మాయిల్, ఫారూఖ్, నాసిర్‌వలి, మోపురి శెట్టి చంద్రశేఖర్, తజ్ముల్, రొద్దం బషీర్, యునుస్, ఖతాబ్, కాటం మనోజ్, మహిళ నాయకులు పర్వీన్ బాను, సావిత్రమ్మ, గంగ రత్నమ్మ, ఫరీదా,ఐటీడీపీ మన్సూర్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని అందజేస్తున్న యశోదాదేవి

మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్

ప్రజాశక్తి - కదిరి టౌన్

రాష్ట్ర మంత్రి రామచంద్రారెడ్డి మార్చి 3న కదిరి పట్టణంలో నిర్వహించే పర్యటనను విజయవంతం చేయాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాక్బుల్ తెలిపారు. గురువారం కదిరి పట్టణంలోని రోడ్లు భవనాల గృహంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాక్బుల్ మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరుకానున్నారన్నారు. దీంతో పాటు కదిరి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి, రూరల్ మండలం సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తలుపుల : మార్చి మూడవ తేదీన వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామని వైసిపి కదిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బిఎస్ మక్బూల్ కోరారు. గురువారం తలుపుల మండల కేంద్రంలోని వెలుగు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమంతో పాటు కదిరి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఆయన చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని నాయకులందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు సాదత్ అలీ ఖాన్, ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, మండల నాయకులు మహమ్మద్ రఫీ నాయక్, డీకే బాబు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : గురువారం నిర్వహించే మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని వైసిపి కదిరి ఇన్‌ఛార్జి బిఎస్. మక్బూల్ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం వైయస్సార్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్బూల్ బాషా మాట్లాడుతూ ఆసరా పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనలో అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఇసి సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు వజ్రభాస్కర్ రెడ్డి, ఎంపీపీ జగన్మోహన్, వైస్ ఎంపీపీ గంగోజమ్మ , నాయకులు రవీంద్రారెడ్డి, రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ప్రమాదంలో పెయింటర్ మృతి

చిలమత్తూరు : మండల పరిధిలోని గొర్రాల్లపల్లి వద్ద గురువారం ద్విచక్రవాహనం బోల్తా పడిన ఘటనలో కోడూరు తోపునకు చెందిన పెయింటర్ బాసు(28) అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

కారు బోల్తా.. ముగ్గురు కూలీలకు గాయాలు

గోరంట్ల రూరల్ : కారు అదుపు తప్పి బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు తీవ్రంగా గాయపడిన సంఘటన గురు వారం ఉదయం మండలంలోని గౌనివారిపల్లి పంచాయతీలో చోటుచేసుకుంది. బాధితుల కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. సీనప్పపల్లి గ్రామానికి చెందిన కూలీలు మండలంలోని చింతలపల్లి, కాలేకుంట్లపల్లి గ్రామాల వద్ద ఉన్న టమోటా తోటలో పనికి కారులో వెళ్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో విష్ణువర్ధన్, సుశీలమ్మ, కళావతమ్మ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. విష్ణువర్ధన్ తలకు తీవ్ర గాయమై పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని ఆసుపత్రికి తరలించారు. సుశీలమ్మ, కళావతమ్మతో పాటు డ్రైవర్‌ను 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పేకాట జూదరులు అరెస్టు

చిలమత్తూరు : చిలమత్తూరు శివారులో పేకాట ఆడుతున్న జూదరులను పోలీసులు అరెస్టు చేశారు. తమకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి 9 మందిని అరెస్టు చేసి వారివద్దనున్న 10,310 రూపాయల నగదు సీజ్ చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

అనారోగ్యంతో అంగన్వాడీ కార్యకర్త మృతి

గోరంట్ల రూరల్ : సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలోని గోరంట్ల మండలం కమ్మవారిపల్లి-1 అంగ న్వాడీ కార్యకర్త శారదమ్మ(55) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. విధి నిర్వహణలో భాగంగా 1991 నుంచి ఆమె గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సేవలందించింది. ఆమె మృతి పట్ల ఐసిడి ఎస్ సిడిపిఒ, సూపర్వైజర్లు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆమెకు భర్త మధుసూదన్‌రెడ్డి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఎన్నికల ప్రణాళిక రూపకల్పన

ముదిగుబ్బ : రానున్న ఎన్నికలలో ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా పోటీ చేయనున్న గోనుగుంట సూర్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు గోనుగుంట్ల వర్గీయులు తెలిపారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి నెల ఆరంభం నుండి ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణస్వామి, దేవేంద్ర, లక్ష్మీనారాయణ, సురేష్ రెడ్డి, జయకష్ణ, బాల భాస్కర్, ద్వారక, చికెన్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్

కదిరి టౌన్ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆర్థిక అక్షరాస్యత రాతపూర్వక క్విజ్ పోటీలను గురువారం నిర్వహించారు. డిజిటల్ బ్యాంకింగ్, బ్యాంకు లావాదేవీలు, సైబర్ నేరాలపై అవగాహనతో కూడిన ప్రశ్నలు ఫజిల్ క్విజ్ లో అడిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్, కెనరా బ్యాంక్ మేనేజర్ మధుసూదన్, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు వీర, నాగప్ప, శంకర, మునిరాజు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

హిందూపురం : స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మార్చి 2, 3 తేదీల్లో ఎమ్మెల్యే నివాసం వద్ద క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలిపారు. హైదరాబాదులోని బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ అసుపత్రి, రీసర్చ్ ఇన్స్టూట్యూట్ వైద్యబృందంతో పరీక్షలను నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్పీని కలిసిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు

పుట్టపర్తి రూరల్: హెడ్ కానిస్టేబుళ్లుగా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన పలువురు అధికారులు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డికి మర్యాదపూర్వకంగా గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నీలవేణి, నూర్ మొహమ్మద్‌కు ఎఎస్ఐలుగా ఉద్యోగోన్నతి వచ్చింది. దీంతో వారు పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులతో కలిసి ఎస్పీని ఆయన ఛాంబర్లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సూర్య కుమార్,జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారవేత్తలుగా రాణించాలి

హిందూపురం : కాలం చెల్లిన పద్ధతులకు స్వస్తి పలికి, నవీన ఆలోచనలతో, ప్రపంచీకరణలో పోటీపడే విధంగా శిక్షణ పొంది ఉద్యోగులు గాను, వ్యాపారవేత్తలు గాను రాణించాలని స్థానిక ఎస్‌డిజిఎస్ కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ జైసాని రామ్ ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ఎస్‌డిజిఎస్ ఎంబిఎకళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జేఎస్ఎస్ ప్రసాద్, హెచ్ఒడి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ వేగవంతం

పుట్టపర్తి క్రైమ్ : సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రి కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.